జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 23 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6

# నిరుద్యోగులకు ఉచిత కోచింగ్

**భద్రాచలం, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి**



గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం బ్యాంకింగ్ /ఐబీపీఎస్ పీవోస్ ,క్లర్కుల పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 60రోజుల పాటు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీవో మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ (స్టడీ సర్కిల్. సీజీజీ.జీవోవీ.ఇన్) ద్వారా ఈనెల 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులను వారి మెరిట్, రిజర్వేషన్ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వార్షిక ఆదాయం 3లక్షలకు మించి ఉండరాదన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలవారి స్కాలర్ షిప్, స్టడీ మెటీరియల్, లాంగ్ నోట్ బుక్స్ అందించబడతాన్నారు. మరిన్ని వివరాలకోసం 040-27540104 ఫోన్ నెంబర్ కు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించాలని ఆయన కోరారు.

# సెక్యూరిటీ డిపాజిట్ ... ఎక్కడ..?



- వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకానికి నోటిఫికేషన్
- టెండర్ ప్రక్రియ మాని వేలంపాట వైపు మొగ్గు చూపిన అధికారులు
- వేలం పాటలో పోటీపడ్డ ఏజెన్సీలు
- 70 లక్షలతో కైవసం చేసుకున్న యారోవ్
- ఆ మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ కింద జమ చేయాలని ఆదేశాలు
- ఆదేశాలను పాటించని యారోవ్ ఏజెన్సీ..
- ఇతర ఏజెన్సీ నిర్వాహకులను పల్టీ కొట్టించిన అధికారులు..?
- ఇప్పటికీ జాడలేని 70 లక్షల సెక్యూరిటీ డిపాజిట్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మొదటిసారిగా అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించిన స్కిల్ ఉద్యోగాల టెండర్ తాలూకు 70 లక్షల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ పైకము.. ఎక్కడ ఉన్నాయో ఎవరికీ ఆచూకీ దొరకడం లేదు. ఈ టెండర్ ను దక్కించుకునేందుకు యారోవ్ ఏజెన్సీ బహిరంగ వేలం పాటలో పోటీపడి మరి తన కైవసం చేసుకుంది. కానీ ఆ సెక్యూరిటీ డిపాజిట్ కింద ఉంచాల్సిన 70 లక్షల రూపాయలు ఎక్కడున్నాయ్ అనేది తెలియడం లేదు.

2 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

## విచ్చలవిడిగా... వీధి కుక్కలు

భద్రాచలం పట్టణంలో ముగ్గురిని గాయపర్చిన శునకాలు

కరువైన సంతానోత్పత్తి చర్యలు

వీధి కుక్కల సంచారంతో వణికిపోతున్న పట్టణ ప్రజలు

అధికారులు కట్టడి చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు



6 లో..

## కొత్తగూడెం పట్టణ, గ్రామీణ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని కృషి

- కూనంనేని కృషితో రూ.16.70కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు
- పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరు
- సోములగూడెం బూడిదవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు
- బేతంపూడి-నాణ్యతండ రోడ్డు, బ్రిడ్జికి రూ.2.50కోట్లు మంజూరు
- బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణానికి మరో రూ.6.70కోట్లు మంజూరు
- ప్రజాసమస్యల శాశ్వత పరిష్కారదిశగా అడుగులు
- మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి**



సుదీర్ఘకాలంగా గ్రామీణ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిస్కారంకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిర్విరామంగా చేస్తున్న కృషికి అనతికాలంలోనే ఫలితాలు లభిస్తున్నాయి. పట్టణంలోని పాతకొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. నణ్యతండా మీదుగా బేతంపూడి నుంచి

మిగతా 2 లో...

# పాల కూర తో పదిలాభాలు



ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో 'పాలకూర'ది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే 'పది' అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

**కాల్షియం:** మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది.

**ఫైబర్ :** జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్ కు సాటి ఏదీ లేదు. మలబద్ధకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది.

**పొటాషియం:** శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది.ముఖ్యంగా..పోస్ట్‌మెనోపాజ్ దశలో ఉన్నమహిళలకు ఇది అత్యవసర పోషకం. 100 గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

**ఫోలెట్ :** పిల్లలకోసం ప్రయతిస్తున్నవారికీ, గర్భిణులకూ ఫోలెట్ ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి. శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధిలోనూ ఇది కీలకంగా ఉంటుంది. 100గ్రాముల పాలకూరలో 165 మైక్రో గ్రాముల ఫోలెట్ లభిస్తుంది.

**విటమిన్ ఎ:** కంటి చూపును మెరుగుపరచడం, చర్మాన్ని మెరిపించడంలో విటమిన్ ఎ కీలకం. జుట్టు పెరుగుదలకూ సాయపడుతుంది. కాబట్టి, అందాన్ని కాపాడుకోవాలంటే.. పాలకూరను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే! 100గ్రాముల పాలకూరలో 141 మైక్రో గ్రాముల విటమిన్ ఎ అందుతుంది.


**విటమిన్ సి:** గొప్ప యాంటి ఆక్సిడెంట్ గా పనిచేసే విటమిన్ సి.. గాయాలను నయం చేయడంలో సాయపడుతుంది. అయితే, పాలకూరను ఎక్కువ సేపు మరిగిస్తే.. అందులోని విటమిన్ సి ఆవిరైపోతుంది. అందుకే, సలాడ్ రూపంలో తీసుకోవడం మంచిది. 100 గ్రాముల పాలకూర ద్వారా 28.1 మిల్లీ గ్రాముల విటమిన్ సి అందుతుంది.

**విటమిన్ కె :** వెన్నునొప్పి, జుట్టు రాలడం అతివలను ఎక్కువగా వేధించే సమస్యలు. వీటిని నివారించడంలో విటమిన్ కె.. ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 482.9 మైక్రో గ్రాముల విటమిన్ కె శరీరంలోకి చేరుతుంది.

**సోడియం:** కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు బాగుండాలంటే.. శరీరంలో కావాల్సినంత సోడియం ఉండాలి. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే.. తీవ్రమైన తలనొప్పి, కండరాల బలహీనత వేధిస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

**మెగ్నీషియం:** హార్మోన్ల నియంత్రణ మొదలుకొని ఎముకల ఆరోగ్యం వరకు అన్నిటినీ మెగ్నీషియం క్రమబద్ధీకరిస్తుంది. 100గ్రాముల పాలకూర తీసుకోవడం ద్వారా 79 మైక్రో గ్రాముల మెగ్నీషియం లభిస్తుంది.

# సెక్యూరిటీ డిపాజిట్ ఎక్కడ..?






*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి*

వైద్య విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగానికి ఎంత డిమాండ్ ఉందో.. ఆ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన టెండర్ దక్కించుకోవాలంటే అంతకుమించిన డిమాండ్ ను ఎదుర్కోవాల్సిందే. సాధారణ ఏజెన్సీలకో ...సాధారణ వ్యక్తులకో.. ఈ టెండర్ దక్కాలంటే అసాధ్యమే. ఖచ్చితంగా లక్షల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేసి దీనిని కైవసం చేసుకోవాల్సి ఉంటుంది. అది కూడా ఐదో..,పదో.., కాదండోయ్ కనీసం 70 లక్షలు.. లేదంటే అంతకుమించి వెంచించాల్సిందే. ఇంత మొత్తంలో చెల్లించుకుంటే టెండరు ఖరారు కష్టమే మరి. అధికారులు ఇంతటి కఠిన, కుటిల మెలుకువలతో నిబంధనలను నిర్ణయిస్తే.. అది తప్పకుండా హరిమయం కావాల్సిందే..నా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.అయితే వేలం పాటలో చెప్పిన ఆ మొత్తము ఇప్పుడు ఎవరి దగ్గర ఉన్నాయో తెలియాల్సి ఉంది. అవి కేవలం మౌఖిక ముసుగులేనా..? ముందస్తు ప్రణాళికనా..? అనే అంశం ఇప్పుడు నిగ్గు తేలాల్సి ఉంది.

## టెండర్ ప్రక్రియ మాని.. వేలంపాట వైపు..

జిల్లాలోని మెడికల్ కళాశాలలో ఏర్పడిన కొన్ని స్కిల్డ్ ఉద్యోగ ఖాళీలను ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా వివిధ ఏజెన్సీల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అయితే ఈ టెండరు ఖరారు చేయాల్సిన సాధారణ పద్ధతులను పక్కకు నెట్టి.. వేలం పాట ప్రక్రియను అధికారులు ఎన్నుకున్నారు. ఏ ఏజెన్సీ అయితే అధిక మొత్తంలో సెక్యూరిటీ డిపాజిట్ కింద ఎక్కువ పైకాన్ని ఉంచగలదో.. వారికే టెండర్ దక్కుతుందని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలను శిరసావహించిన ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు అందులో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ వేలంపాటలో ప్రధానంగా పోటీపడ్డ యారోవ్, సాయిరాం రెండు ఏజెన్సీలు వేలంపాట స్థిరత్వాన్ని స్థితిత్వం లేకుండా చేశారు. ఆ అంచనా మొత్తాన్ని అరకోటికి పైనే పెంచారు. చివరికి పాల్వంచలోని యారోవ్ ఏజెన్సీ 70 లక్షల రూపాయలకి ఈ టెండర్ ను తన కైవసం చేసుకుంది. సాధారణంగా నియమించుకునే ఉద్యోగుల సంఖ్యను బట్టి ఒక నెల లేదా రెండు నెలల జీతపు మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ కింద ఉంచడం ఆనవాయితీ. కానీ ఈ వేలం పాట దాదాపుగా ఆ ఉద్యోగుల నెల జీతం మొత్తానికి కలిపి సగటున 12 రేట్లు ఎక్కువగా ఉండడం చూసి టెండర్ దారురులందరూ అవాక్కయ్యారు.

## 70 లక్షలు డిపాజిట్ చేయలే..

2022 లో జరిగిన ఈ వేలం పాట ప్రక్రియలో.. ఆ సంవత్సరమే రిజిస్ట్రేషన్ అయ్యి.. అప్పటివరకు ఎలాంటి అనుభవం లేని యారోవ్ ఏజెన్సీ పాటలో నెగ్గింది. దీంతో వైద్య కళాశాలలో మొదటిసారిగా ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగ నియామకాలు భర్తీ చేసేందుకు జిల్లా ఎంప్లాయిమెంట్ విభాగం యారోవ్ ఏజెన్సీకి అవకాశం కల్పించింది. అయితే వేలంపాటలో చెప్పిన మొత్తాన్ని ఈ ఏజెన్సీ డిడి, బ్యాంకు గ్యారెంటీ ద్వారా సంబంధిత మెడికల్ కళాశాల అధికారులకి అందివ్వాలి. కానీ ఇప్పటివరకు అలాంటివి ఏమి ఈ ఏజెన్సీ అందివ్వలేదు. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఏ అధికారి కూడా ఆ ఏజెన్సీ ని అడిగింది లేదు. ఈ వేలంపాట అప్పటి జాయింట్ కలెక్టర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కానీ ఆ 70 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ ను తీసుకోవడం మరిచారు. అయితే టెండర్ ప్రక్రియను ఇంత కఠినంగా ఏర్పాటు చేసిన అధికారులు ఆ మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ కింద ఎందుకు మార్చలేకపోయారన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అప్పటి అధికారులు యారోవ్ ఏజెన్సీకి అనుకూలతను ప్రదర్శించారు అనే ఆరోపణ సైతం ఊపొందుకుంది. దీంతో అసలు ఈ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగానే నిర్వహించి ఆ ఏజెన్సీకి కట్టబెట్టే ప్రయత్నం చేశారానన్న సందేహాలు కలుగుతున్నాయని సదరు ఏజెన్సీ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలను నిగ్గు తేల్చాలని పలువురు కోరుతున్నారు.

## వేలం పాటలో పాల్గొన్నాం ..

### అనంత రాములు (సాయిరాం ఏజెన్సీ)

మా ఏజెన్సీకి 16 సంవత్సరాల అనుభవం ఉంది. అన్నిచోట్ల సమర్ధవంతమైన నియామకాలు, జీతాల చెల్లింపులు జరిపాము. కొత్తగూడెం వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ స్కిల్డ్ ఉద్యోగాలకి టెండర్ ప్రక్రియ కాకుండా.. వేలపాటలో పాల్గొనాలని అధికారులు చెప్పారు. దాంతో టెండర్ లో పాల్గొన్నాం. అందులో 70 లక్షల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేసేందుకు యారోవ్ ఏజెన్సీ ముందుకు వచ్చింది. మేమందరం ఆశ్చర్యానికి గురయ్యాం. అప్పటికి ఎలాంటి అనుభవం, టర్నోవర్ లేని ఏజెన్సీ 70 లక్షలు పెట్టడం. ఆ మొత్తాన్ని అధికారులు తీసుకున్నారు లేదో తెలియదు. ఒకవేళ తీసుకోకపోతే ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

# కొత్తగూడెం పట్టణ, గ్రామీణ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని కృషి

(మొదటి పేజీ తరువాయి...)

నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.1.80కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.4.00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయిగూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ.70లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ.1కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషిచేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పునర్నిర్మాణానికి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ.16.70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల ;పల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషిచేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా..మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.

# టీఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదు : ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు:అక్టోబర్ 22, ప్రజా జ్యోతి**

జూలూరుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేరాందాస్ నాయక్ 131508 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతోపాటు బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకదాని తర్వాత ఒకటి అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతుందని అన్నారు కొందరు ఫామ్ హౌస్‌లో కూర్చుని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వారి అధికారంలో ఉన్నప్పుడు రైతుల రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని వారికీ రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల వెంకటరెడ్డి దుద్దుకూరు మధుసూదన్ దత్తుకూరి సుమంత్ కొదుమూరు కోటేశ్వరరావు ధారావత్ నాగేశ్వరరావు అమృనాయక్ తాసిల్దార్ స్వాతి బిందు సూపరింటెంట్ తాళ్లూరి రవి ఆరే రవికుమార్లు పాల్గొన్నారు.



# ఆరోగ్య ఎన్నో సమస్యలకు ప్రధాన మూలం అయోడిన్ లోపం

★ డాక్టర్ కందుల దినేష్

**టేకులపల్లి, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి:**

రాష్ట్రప్రభుత్వం,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం అయోడిన్ లోపరుగ్మత వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించడంలో భాగంగా మండలం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మంగళవారం టేకులపల్లి లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో పిల్లలకు ఉపాధ్యాయ సిబ్బందికి అవగాహన సమావేశం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మన శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో వయసు పెరిగే కొద్దీ చురుకుదనం లేకపోవడం,పెరుగుదల లోపం,జ్ఞాపకశక్తి తగ్గడం,చదువులో ఆటల్లో వయసుకు తగ్గ ప్రతిభ చూపలేకపోవడం పుట్టుకతో చెవుడు, మూగతనం,మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం,గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని దీనితోపాటు అయోడిన్ అందించే ఇతర ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలుగుడ్లు,పాలు,పన్నీరు, పెరుగు తదితర ఆహార పదార్థాల తీసుకోవడం ద్వారా కూడా లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు.ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఆరోగ్యవిస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్,నాగబండి వెంకటేశ్వర్లు,ఆరోగ్య సహాయకులు సులోచన చంద్రకళ, ధనసరిరాంబాబు, స్టాఫ్ నర్స్ రేష్మ, ఉపాధ్యాయులు,వంట సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం

**భద్రాచలం, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి**

ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్ అన్నారు. కొమరం భీం జయంతిని పురస్కరించుకొని స్థానిక నీటీపారుదల శాఖ స్కరిల్ కార్యాలయంలో కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం చేయడం అనేది పూర్వ జన్మ మన అదృష్టంగా భావించాలని అన్నారు. కొమరం భీం అడుగుజాడల్లో ప్రతి ఒక్క ఉద్యోగి వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు . ఈకార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ భాషా,టిఎన్జీవో సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ లింగమూర్తి రమణ విజయ్ కుమారి శ్రీనివాస్ పాపారావు మరియు తదితర ఆదివాసి ఉద్యోగులు పాల్గొన్నారు.



# కొమురం భీమ్ జయంతి వేడుకలు

**ఇల్లందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:**

నిజాం నిరంకుశ పాలనకు,రజాకార్ల అకృత్యాలకు గొడ్డలి పెట్టుగా మారిన గోండు వీరుడు కొమురం బీమ్ 123వ జయంతి వేడుకలను మంగళవారం ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం బీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘ నేతలు మాట్లాడుతూ జల్–జంగిల్–జమీన్ అనే నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు, గోండ్ దాదా కొమురం భీమ్ అని కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముక్తి కృష్ణ, అడ్వకేట్ సూర్నపాక సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,ఇల్లందు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏట్టి హరికృష్ణ, మాజీ సర్పంచ్ లు సూర్నపాక రామయ్య, పూసం రమేష్, బొర్రా రమేష్, పూనెం రమేష్, ఆదూరి రవి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, అక్టోబర్ 22ప్రజాజ్యోతి :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ

★ జిల్లా అధ్యక్షులు పూలరవీందర్ఆధ్వర్యంలో



**బూర్గంపాడు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ ఈనెల 25న జాతీయా,మాల మహానాడు, రాష్ట్రఅధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్ర కరపత్రాలను బూర్గ పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో సోమవారం గ్రామ పెద్దలు,గ్రామస్తుల, మరియు యువత నడుమ, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ అధ్యక్షతన కరపత్ర,ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ , గ్రామ పెద్దలు బొజ్జ ప్రసాదు,బర్ల బాబు సెనగ వెంకటేశ్వర్లు, సెనగ బాబు, కుక్కల రామ్మూర్తి, బిల్లా రాము, సెనగ రాంబాబు, పొందు చిట్టిబాబు, శనగ అప్పారావు, బుడిపిటి శ్రీనివాసరావు,,కుక్కల వెంకన్న, శనగ వీర కుమార్, పె రుమల అజయ్, పిల్లి లాలయ్య సాంబ, బొజ్జ ప్రవీణు, వరకా వేణు, రవి కిరణ్, సునీల్, మహిళా నాయకురాలు, పిల్లి ఆదిలక్ష్మి, తుమ్మల పున్నమ్మ,బిల్లా వెంకటరమణ,గొంతెమ్మ,పుట్టి వెంకటరమణ,శనగ నిర్మల , బర్ల నర్సమ్మ, సెనగ సరళ, పుట్టి లావణ్య,బిల్లా నవ్య,బిల్లా నాగవేణి, మరియు గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే జారే పర్యటన

**చంద్రుగొండ, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:**



అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ నేడు చంద్రుగొండ మండలంలో కల్యాణ లక్ష్మి 22 చెక్కులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయనట్లు తాసిల్దార్ సంధ్యారాణి తెలిపారు. మండలంలోని సీతయ్య గూడెం, దామరచర్ల, అయ్యన్నపాలెం, రాజీవ్ నగర్, చంద్రుగొండ, తిప్పనపల్లి ,రేపల్లెవాడ, తుంగారం, పోకల గూడెం, మంగయ్య బంజర, రావికంపాడు గ్రామాలలో పర్యటించి చెక్కులు అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**భద్రాచలం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి )**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటరావు చేతుల మీదుగా మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన పలువురు ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేశారు. దీంతో వారికి చెక్కులు మంజూరు కాగా వాటిని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, తిరుపతిరావు గాడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యాభివృద్ధికి వసతి సౌకర్యాల కల్పన

–ఐటీడీఏ డీడీ మణెమ్మ



**భద్రాచలం, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి:**

గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల్లో వసతిసౌకర్యాలు కల్పించామని భద్రాచలం ఐటీడీఏ డీడీ మణెమ్మ అన్నారు. మంగళవారం సమావేశ మందిరంలో జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బెస్ట్ ఆవాలబుల్ పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశానికి 75 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా లాటరీ ద్వారా బాల, బాలికల ఎంపిక నిర్వహించారు. 6వ తరగతిలో 21 సీట్లు, ఏడవతరగతిలో 7 సీట్లు, 8వ తరగతిలో 8, పదవతరగతిలో 2 సీట్లు లాటరీ పద్ధతిలో డ్రాతీసి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో తోటమల్ల రమ, ఏసీఎంవో రమణయ్య, వికాసం పాఠశాల హెచ్ఎం అరుణకుమారి, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, ఏవో ప్రమీల బాయ్, రామకృష్ణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 25న మహా పాదయాత్రను జయప్రదం చేయండి

**ఆళ్ళపల్లి. అక్టోబర్22. ప్రజాజ్యోతి**



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల ఇరవై ఐదవ తారీఖున జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో భద్రాచలంలో జరిగే మహాపాదయాత్రను జయప్రదం చెయాలని మాల మహానాడు మండలధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్ వేమూరి సత్యం పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల కులస్తులపై జరుగుతున్న వివక్షత అలాగే దాడులను ఖండిస్తూ ఈ ఇరవై ఐదొ తారీఖున జరిగే మహా పాదయాత్రలో పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో మాలల ఆత్మ గౌరవాన్ని ఎలిగెత్తి చాటాలన్పారు. ,ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో మాలకులస్తులకు అన్యాయం చేయాలని చూస్తుందని. ఇప్పటికైనా మానవులంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు.

# బ్రిడ్జి మంజూరు

★ రైతుల కష్టాలను చూసి చలించిన ఎమ్మెల్యే
★ వెంటనే బ్రిడ్జి 40 లక్షలతో మంజూరు చేసిన ఎమ్మెల్యే





**టేకులపల్లి, అక్టోబర్22, ప్రజాజ్యోతి :**

మండలంలోని గోలియాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని వ్యవసాయ పొలాలకు వెళ్లే దారి మధ్యలో పెద్దవాగు ఉండడంతో దానివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆ వాగుపై బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది. వ్యవసాయ రైతులు చేనుకువెళ్లే దారిలో పెద్దవాగు ఉండడంతో ఎరువులు ,పశువులు,వ్యయసాయ పనిముట్లు తీసుకుపోవాలన్న రైతులు, మహిళలు,పిల్లలు గత కొన్ని సంవత్సరాలగా ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక ప్రజలు ఎన్నోసార్లు గత పాలకులకు, అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో మా బ్రతుకులు ఇంతే అని అనుకున్న రైతుల పరిస్థితి రైతుల బాధను,ఇబ్బందిని తెలుసుకొని చలించిపోయిన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,భద్రాద్రి జిల్లా కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ కోరం సురేందర్ సంబంధిత పంచాయతీరాజ్ అధికారి ఎ.ఈ నవీన్ తో మాట్లాడి 40 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికై నిధులు మంజూరు చేశారు. అట్టి బ్రిడ్జి కట్టే వాగు వద్ద పరిస్థితులను పరిశీలించిన పిఆర్ ఎఈ నవీన్, మండల కాంగ్రేస్ నాయకులు,ఈది గణేష్,బోడ మంగీలాల్ నాయక్,భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగుతో రైతులకు సిరుల పంట

పెట్టుబడి మాదే... మార్కెటింగ్ మాదే





**చంద్రుగొండ, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:**

చిన్న సన్నకారు రైతులు మునగ సాగు చేపట్టి లాభాల బాటలో పట్టవచ్చని ఏడిఏ వ్యవసాయ శాఖ రవికుమార్ తెలిపారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో మునగ సాగు పై సదస్సు రైతులతో నిర్వహించి పలు విషయాలు తెలియజేశారు. మునగ ,వెదురు పంటల సాగు నిర్వహించడం ద్వారా రైతులకు ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా విత్తనాల నుండి పెట్టుబడుల వరకు ప్రభుత్వమే అందిస్తుందని పంటలను మార్కెటింగ్ కూడా చేస్తామని ఆసక్తి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా ఒక ఎకరాకు 1,23,000 సంవత్సరానికి రైతుకు అందజేస్తామన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ మాట్లాడుతూ ఏసంగి కాలంలో దళారులు మొక్కజొన్న ఆడ, మగ విత్తనాలను విక్రయిస్తున్నారని అటువంటి విషయాలను రైతులు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎటువంటి అర్హత లేని దళారుల మాటలు నమ్మి బయట విత్తనాలు కొనవద్దన్నారు. ఇదే సందర్భంలో రైతులు మాట్లాడుతూ మునగ సాగు చేపట్టడానికి ఆసక్తి ఉన్న కోతుల బాధ ఎక్కువగా ఉందని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టిసారించి పంటల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ సబ్సిడీ పై అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్, ఏపీవో వెంకటేశ్వరరావు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల ఘీంకార స్వరం కోమురం భీం

**ఇల్లందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:**



అడవి బిడ్డల ఘీంకార స్వ రం కోమురం భీం అని మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం కోమురం భీం జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల స్వయం ప్రతిపత్తే ధ్యేయంగా ఎగిసిన ఉద్యమ బావుట కొమురం భీం అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో పోరు తలపెట్టిన పోరాట యోధుడు కొమురం భీం అని పేర్కొన్నారు. అదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో 22 అక్టోబర్ 1901 లో ఒక సామాన్య రైతు కుటుంబాల్లో జన్మించిన కొమురం భీం, చిన్ననాటి నుంచి అన్యాయాన్ని సహించేవాడు కాదన్నారు. 15 ఏండ్ల వయసులోనే తన జాతి పడుతున్న బాధలు చూశాడని, రోగాలు, జంతువుల దాడులు, చావులు, శావుకార్ల అరాచకాలు, గూడెం మీద ఇతరుల దాడి, కరువులు పంటలపై జంతువుల దాడులు ప్రతి ఒక్కటి ఇలా కల్లారా చూస్తూ వాటి గురించి ఆలోచిస్తూ ఉండేవాడని తెలిపారు. తమ భూముల్లోంచి నిర్ధాక్షిణ్యంగా గెంటేయడంతో కొమురం భీం ఆధ్వర్యంలో 1940 జోడేఘాట్ (బాబేఝరి) సాయుధ తిరుగుబాటు మొదలైందని, ఆదివాసీల స్వయం పాలన కోసం ఆయన చేసిన జోడేఘాట్ తిరుగుబాటు మహోజ్వల చరిత్రగా నిలిచిందన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శమని, కొమురం భీం ఆశయ సాధన కోసం ఆయన అడుగు జాడల్లో పయనిద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలువేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీర బావు సింగ్, నెమలి ధనలక్ష్మి , అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ రాచపల్లి శ్రీను, డేరంగుల పోశం, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాషా, కడగంచి వీరస్వామి, లలిత్ పాసి, నారపాక వసంతరావు, సనా రాజేష్, రాంలాల్ పాసి, సయ్యద్ బాబా, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, ఈదుల ముత్తయ్య, గడ్డి శ్రీను, బి.సత్యనారాయణ, పరికి పెల్లి రవి, బానోత్ రాందాస్, కొక్కు సరిత, గంద్రాతి చంద్రావతి, నారాయణమ్మ, కమండల భవాని, పుదూరి లక్ష్మీనారాయణ, కమురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగు సాగు మంచి లాభదాయకం

★ మండలంలో 43 ఎకరాలసాగు

**టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:**

మండలంలో ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ద్వారా 43 ఎకరాల మునుగు సాగు చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మారాలంటే పెట్టుబడులు తగ్గాలి. దిగుబడులు పెరగాలి.

నాణ్యంగా ఉండాలి. పంటకు మార్కెట్ లో మంచి ధర రావాలి. అప్పుడే రైతన్న ఆరుగాలం కష్టానికి ఫలితం ఉంటుంది. ఆదాయం సమకూరుతుంది. దీనిని సాధ్యం చేసేందుకే రాష్ట్ర సర్కారు అడుగులు వేస్తున్నది. అందుకే మునగు సాగు రైతులకు ఎంతో లాభదాయకమని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించామని ఆయన అన్నారు. ఎండాకాలంలో పొలాలు ఖాళీగా ఉంటాయని ఇప్పుడు వచ్చిన పంట డబ్బులు నుంచి కేవలం 10000 రూపాయలు పెట్టుబడి ద్వారా అంటే 2000 రూపాయలు విత్తనాలు,



2000 రూపాయలు ప్లాస్టిక్ బ్యాగులకు ఇంకా మట్టి ఎరువులకు తదితర ఖర్చులకు ఈ పెట్టుబడే డబ్బులు సాగుకై పెట్టిన పెట్టుబడి మొత్తం రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్క పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎండాకాలంలో రైతులు పొలంలో ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేసి అధిక ఆదాయం పొందాలని అయన తెలిపారు. ఏళ్ల తరబడి ఒకటే పంట చేయడం వల్ల లాభం లేకపోయినందున దానికి బదులుగా మునగు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చుఅని అన్నారు.

ఈ మునగ సాగు లో మునగ ఆకు పొడికిమార్కెట్లోమంచిడిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో మునగాకు పొడి ధర కేజీ వెయ్యి రూపాయలుగా ఉందనిచెప్పారు.అదేవిధంగాఒకవేళ కాయలు పెద్దవిగా అయ్యి ఎండిపోయినప్పటికీ,ఆ గింజ ద్వారా వచ్చే నూనెకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ప్రస్తుతం మార్కెట్లో లీటర్ మునగ నూనె ధర 3000 గా ఉందని, ఏ విధంగా చూసినప్పటికీ మునగ సాగు లాభదాయకమని అన్నారు. కేవలం 10000 రూపాయల పెట్టుబడితో 90 వేల నికర ఆదాయం, మళ్లీ పెట్టుబడి 10000 ఉపాధి హామీ పథకం కింద వస్తుందని రైతులకు తెలిపారు. మునగ చెట్టు వివిధ ఉపయోగాలను కలిగి ఉంది. ఆయుర్వేదంలో మునగ చెట్టు వేరు, కాండం, ఆకులు, పువ్వులు,ఫలాలు వంటి అన్నిభాగాలను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.మునగచెట్టు ఉపయోగాలు:ఆస్తమా,దగ్గు నివారణలోసహాయపడుతుంది.కఫం నివార ణ లోస హాయ ప డుతుంది. జీర్ణశక్తిని పెంచుతుంది.వాతరోగాలకు నివారణ కల్పిస్తుంది. కంటి సమస్యలకు నివారణ ఉపయోగపడుతుంది. చర్మ సమస్యలకు నివారణ అవసరపడుతుంది.వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.మునగ చెట్టు ఔషధాల తయారీలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. అందుకే రైతులందరూ ఈ అవకాశాన్నిసద్వినియోగం ములుగు సాగు చేయాలని వారు తెలిపారు.

# ఆన్లైన్ పేరిట పైసా వసూల్

**గ్రామపంచాయతీ ని అడ్డాగా చేసుకొని విశ్వకర్మ ఆన్లైన్‌లో దోపిడి**


**విశ్వకర్మ ఆన్లైన్‌లో వెలుగు వివో చేతివాటం నిజమేనా**

**డిఆర్ డిఏ నుండి వచ్చాం 150 రూపాయలు ఇస్తేనే ఆన్లైన్ చేస్తాం**




**బూర్గంపాడు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పథకం విశ్వకర్మ పథకానికి కులవృత్తులను బట్టి విశ్వకర్మ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా కావలసిన పత్రాలను అందించి నమోదు చేసుకోవాలి కాగా ఈ పథకం ఆన్లైన్ ప్రక్రియ తాళ్ల గొమ్మూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో చేస్తున్నారని తెలుసుకున్న ప్రజలు కార్యాలయంలోకి అవసరమైన పత్రాలను తీసుకుని వెళ్లగా వారి వద్ద నుండి డి ఆర్ డి ఏ పేరు చెప్పి డ్వాక్రా లీడర్లను, బుక్ కీపర్లు, వివో లు కలిసి డ్వాక్రా మహిళలకు విశ్వకర్మ ఆన్లైన్ చేస్తామని అందుకు గాను రుసుముగా డ్వాక్రా మహిళల వద్ద 150 రూపాయలు గత రెండు రోజులుగా వసూలు చేస్తున్నారని పలువురు మహిళలు బహటం గానే చర్చించుకుంటున్నారు ఇదే విషయమై బిజెపి నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో వారిని ప్రశ్నించడం తో ఆన్లైన్ ఖర్చులు మాత్రమే తీసుకుంటున్నామని చెప్పడంతో ఆన్లైన్ నమోదు ఉచితంగానే చేయాలని ఎటువంటి రుసుము తీసుకోవద్దని సూచించారు వెలుగు(వివో) ఆన్లైన్ ప్రక్రియకోసంవచ్చిన ప్రతిమహిళలవద్ద 150 రూపాయలు వసూలు చేస్తూ చేతివాటం చూపిస్తున్నారు అంటూ మహిళలు ఆరోపిస్తున్నారు .ప్రైవేట్ ఆన్లైన్ సెంటర్ నడిపేవారు 100 రూపాయలు వసూలు చేస్తుంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆన్లైన్ ప్రక్రియ కొనసాగిస్తూ వారి కంటే తక్కువగా ఆన్లైన్ చేయాల్సింది పోయి 150 రూపాయలు వసూలు చేస్తున్నారని తాళ్ల గోమ్మూరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై మీసేవ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా మేము వారికి ఇంత రుసుము తీసుకోవాలని చెప్పలేదని ఆన్లైన్ సెంటర్ వద్ద ఆన్లైన్ చేసుకోవాలంటే ప్రతి ఆన్లైన్ సెంటర్ల వద్ద ఎక్కువమంది ఉండడం చేత వారు ఆన్లైన్ చేసుకోవడానికి లేట్ అవుతుందని అందులోనూ ఆన్లైన్ సర్వర్స్ ప్రాబ్లంగా ఉన్నాయని కొంతమంది మాకు తెలియజేయడంతో డిఆర్ డిఏ వారికి మేము కేటాయించామే తప్ప ఇంత రుసుము తీసుకోవాలని వారికి మేము చెప్పలేదని ఒకవేళ వారు డోర్ టు డోర్ ఇంటికి వెళ్లి ఆన్లైన్ చేసినట్లయితే 100 నుండి 150 రూపాయలు వారు వెళ్ళినందుకు తీసుకుంటున్నారేమో! అనుకున్నాం కానీ పంచాయతీ కార్యాలయంలో కూర్చొని ఇలా వసూలు చేస్తున్నారని మాకు తెలియదని వారు తెలియజేశారు డిఆర్డిఏ టీం వారిని వివరణ అడగగా మా మేడం చెప్పారు అందుకే మేము 150 రూపాయలు వసూలు చేస్తున్నామని చెప్పడం కొసమెరుపు




## కార్మికులా వేతనలా సమ్మె తాత్కాలితపు విరమణ

* ఈనెల 28న టిప్పర్ యజమానులతో చర్చలు
* షేక్ యాకుబ్ షావలి పాయం వెంకన్న






**టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:**

టిప్పర్ కార్మికులు వేతనాల సమస్యలపై అక్టోబర్ 21వ తేదీన చర్చలకు రానందున టిప్పర్ డ్రైవర్లు నిన్న సమ్మె నిర్వహించారు.అనంతరం టియుసిఐ జిల్లా కార్యదర్శి, షేక్ యాకుబ్ షావలి,మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న,ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,అనుబంధ సంస్థ టియుసిఐ,మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోటిప్పర్ అసోసియేషన్ తో చర్చలు జరిగినవి. ఈచర్చలలో టియుసిఐ యూనియన్,టిప్పర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,అధ్యక్షులు కలసి చర్చించారు.వేతన ఒప్పందం కొరకు టిప్పర్ యాజమాన్యాల వద్ద పనిచేస్తున్న టియుసిఐ,అనుబంధ మోటార్ వర్కర్ యూనియన్ డ్రైవర్ల లిస్టు తీసుకొన్నారు.ఈనెల 28న, తిరిగి టియుసిఐ తో చర్చలు జరుపుతామని,దీనికి రాతపూర్వకమైన ఒప్పందం జరిగిందన్నారు.డ్రైవర్లు నిన్నటి నుంచి సమ్మెలో ఉండటం వలన టిప్పర్లు ఆగినవి మరల యూనియన్‌తో అసోసియేషన్ చర్చలు జరపడం వలన ఈరోజు సెకండ్ షిఫ్ట్ నుంచి టిప్పర్లు డ్యూటీకి వెళ్తున్నామని అన్నారు.టిప్పర్ డ్రైవర్ల సమ్మెను తాత్కాలితముగా వాయిదా వేశామని తిరిగి 28వ తారీఖు నాడు చర్చలు ఉంటాయని ఈ చర్చలు సఫలం కాకపోతే నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. ఈ చర్చలలో టిప్పర్ యూనియన్ గౌరవాధ్యక్షులు కోరం సురేందర్, టిప్పర్ యూనియన్ అధ్యక్షులు నరసింహారావు కోల్ ట్రాన్స్పోర్ట్ అధ్యక్షులు వరద రామచంద్రయ్య,టియుసిఐ, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్,టేకులపల్లి మోటర్ బ్రాంచి కార్యదర్శి మదార్,చింటూ,రాజేష్,చంటి, రమేష్,బాబు,నరసింహారావు,రాజా సురేష్ పాల్గొన్నారు .

## వైద్యాధికారి సంఘమిత్రకు ప్రకృతి ప్రేమికుడు పాష ఘన సన్మానం



**ఆళ్ళపల్లి. అక్టోబర్22. ప్రజాజ్యోతి**

ఇటీవల మండల వైద్యాదికారిగా నియమితులైన డా.సంఘమిత్రను జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకృతి ప్రేమికుడు మహమూద్ పాషా ఘనంగా సన్మానించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ, విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ వివిధ గ్రామాలలో డాక్టర్ సంఘమిత్ర హెల్త్ క్యాంపులు, నిర్వహించే క్రమంలో వాగులు వంకలు సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఈ క్రమంలో జాకారం పాఠశాల లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వైద్యాధికారిగా మా జాకారం పాఠశాలకు మొదటి సారి వచ్చిన సందర్భంగా సత్కరించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ పాయం సత్యవతి, పాయం రాంబాయి,బొమ్మల రమాదేవి,గోగ్గెల రాంబాయి,,ఏఎన్ఎం పాయం సావిత్రి,హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్ బాబు, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలం పట్టణంలో ముగ్గురిని గాయపర్చిన శునకాలు**

**కరువైన సంతానోత్పత్తి చర్యలు**

**వీధి కుక్కల సంచారంతో వణికిపోతున్న పట్టణ ప్రజలు**

**అధికారులు కట్టడి చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు**





# విచ్చల విడిగా... వీధి కుక్కలు..!



***భద్రాచలం, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:***

భద్రాచలం పట్టణంలో (గ్రామసింహాలు )శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి.రోడ్లు, వీధులు, గల్లీల్లో తిరుగుతూ రెచ్చిపోతున్నాయి. అదును చూసి మహి ళలు, వృద్ధులు, చిన్నారులపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. సోమవారం పట్టణంలోని మార్కెట్ ఏరియా లో ముగ్గురిపై శునకాలు దాడి చేశాయి. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న చిన్నారి పై దాడి చేసాయి . కుక్కలను చెదరగొట్టే యత్నం చేయడంతో 65ఏళ్ల వృద్ధురాలి చేతిని కరిచాయి. వృద్ధురాలిపై దాడి చేయడంతో అడ్డుకునే చర్యలకు పాల్పడిన సురేష్ అనే యువకుడి నుదిటిపై సామూహికంగా ఎగబడి గాయపర్చాయి . ఈ తీరుగా ముగ్గురిపై శునకాలు దాడికి దిగాయి . ఆ బాధితుల గాయాల నుం చి రక్తస్రావం కావడంతో వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నారు. ఇలాంటి ఘటనలు వారంలో గరిష్టంగా నాలుగైదు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. భద్రాచలం లో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నా, నియంత్రించడంలో పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు . చిన్నాపెద్దా తారతమ్యబేధం లేకుండా కనిపించిన ప్రతి ఒక్కరిపై దాడి చేసి గాయపరుస్తుండటంతో ఇంట్లో నుంచి కాలు బయట పెట్టడానికి ప్రజలు జంకుతున్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.

### పట్టణ వ్యాప్తంగా ...

పవిత్రపుణ్యక్షేత్రమైన భద్రాచలం లోని 20 వార్డులలో అన్నింటిలోనూ శునకాల సమస్య ఉంది. వీధి కుక్కలు రోడ్లమీద, వీధుల్లో, గల్లీల్లో గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. ఒంటరిగా కనిపించిన, సైకిల్, ద్విచక్రవాహనాలపై వెళ్తున్నా సరే వెంబడించి గాయ పరుస్తుండటం సర్వసాధారణ సమస్యగా మారింది. పట్టణంలోని చిక్కెన్ మార్కెట్ ఏరియా ,నన్నపనేని స్కూల్ ఏరియా ,చర్లరోడ్ ,కూనవరం రోడ్ ,అంబెడ్కర్ సెంటర్ ,అశోక్ నగర్ కాలనీ ,భూపతిరావు కాలనీ ,జగదీశ్ కాలనీ ,ఐటిడిఏ రోడ్,ఏరియా హాస్పిటల్ రోడ్ ,శాంతి నగర్ కాలనీ ,మెడికల్ కాలనీ ప్రాంతాల్లో, రోడ్లపై రేయింబవళ్లు సంచరిస్తున్నాయి. ఒక్కోసారి వేగం గా పరుగెత్తుకొచ్చి వాహనాలకు అడ్డం పడి ప్రమా దాలకు గురి చేస్తున్నాయి. కూరగాయల మార్కెట్ కు ఇతరత్ర అవసరాల కోసం బయటకు వెళ్లడా నికి మహిళలు, వృద్ధులు భయంభయంగా రోడ్డు కెక్కాల్సి వస్తుండగా, ఇంటి నుంచి స్కూల్ కు నడిచి వెళ్లడానికి బాల బాలికలు వణికిపోతున్నారు.

### నియంత్రణ చర్యలేవి..?

వీధి కుక్కల నివారణకు గ్రామపంచాయతీ పరంగా చర్య లు లేకుండా పోయాయి. ఏటా సంతానోత్పత్తిని పెంచుకుంటున్న వీధికుక్కల నియంత్రణకు క్రమం తప్పక శస్త్ర చికిత్సలు చేయించాల్సి ఉన్నా ఆ దిశగా యోచించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి . దాడులకు తెగబడుతున్న వీధి కుక్కల కోసం ప్రత్యేకంగా గృహ నివాసాలకు దూరంగా షెడ్లను నిర్మించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. ప్రజలపై వీధి కుక్క లు ఎగబడి సాగిస్తున్న దాడులు, గాయాలను తేలికగా తీసుకుంటున్నారే తప్పా చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

### పట్టణంలో కుక్కకాటు కేసులు...

| నెల | కుక్కకాటు కేసులు |
|---|---|
| జూలై | 69 |
| ఆగస్టు | 94 |
| సెప్టెంబర్ | 80 |
| అక్టోబర్ | 68(22తేదీవరకు ) |
| మొత్తం | 311 |

## కట్టడి చర్యలు తీసుకోవాలి

**ఆకోజు సునీల్ - బి ఆర్ యస్ నాయకులు**



గ్రామపంచాయతీ అధికారు లు వీధి కుక్కల సం తానోత్పత్తి నివారణ చర్యలు తీసుకోవాలి . రోడ్లు, వీధుల్లో, గల్లీలో గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. వెంటనే కట్టడి చర్యలు తీసుకోవాలి.

## కార్యాచరణ తయారు చేస్తున్నాం

**చేరుకుమల్లి శ్రీనివాస రావు ,కార్యదర్శి**



గ్రామపంచాయతీ భద్రాచలం భద్రాచల గ్రామపంచాయతీ పరిధి లో వీధి కుక్కల నియంత్రణ కోసం కార్యాచరణ తయారు చేస్తున్నాం. వీధి కుక్కల సంతానోత్పత్తిని నివారించడానికి చర్యలు చేపడతాం .శునకాలను శస్త్ర చికిత్సలు చేయిం చాలని సంకల్పించాం. త్వరలోనే ఈ పక్రియను ప్రారంభిస్తాం.

# ఎల్.ఎస్.ఎన్ యాజమాన్యంతో చర్చలు

**★ లాభాలవాట బోనస్ 5000 ★ ట్యాంకర్ డ్రైవర్లుకు వాల్వో వేతనం ఒప్పందం**

**★ కార్మిక వేతనాలు పెంచడమే ఐఎన్టియుసి ప్రధాన లక్ష్యం**





***టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:***

ఇల్లందు ఏరియా కోయగూడెం ఓబి కాంట్రాక్ట్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యంతో ఐఎన్టీయూసీ గౌరవ అధ్యక్షులు కోరం సురేందర్ నాయకత్వంలో ఐఎన్టియుసి ప్రెసిడెంట్ మచ్చ సుధాకర్ అధ్యక్షతన చర్చలు నిర్వహించారు. మంగళవారం ఎల్.ఎస్.ఎన్ కంపెనీ జిఎం శివ, పీఎం రాజ్మోహన్ రెడ్డి తో ఫలబద్రమయ్యాయి. కార్మికుల యొక్క 25 సమస్యలు ఎల్. ఎస్.ఎన్ కంపెనీ జిఎం శివ ముందు ఉంచడం జరిగింది. అలాగే ఈ చర్చల్లో ప్రధానమైనది కార్మికుల యొక్క జీతాలు పెంచడం, బోనస్ సాధ్యమైనంత త్వరగా కార్మికుల ఖాతాలో జమ చేయాలి ఎల్.ఎస్.ఎన్ యాజమాన్యానికి తెలిపారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్లకు కూడా వాల్వ డ్రైవర్లతో సమానంగా వేతనం వేయాలని తెలిపారు. క్రిస్మస్ పండగా కళ్ళ ప్రతి కార్మికుడికి రెండు జతల బట్టలు ఇవ్వాలని వారు తెలిపారు. అనంతరం ఎల్. ఎస్.ఎన్ కంపెనీ జిఎం.శివ మాట్లాడుతూ కుదిరితే వచ్చేనెల అందరి అకౌంట్లో బోనస్ వేస్తాను, లేదంటే డిసెంబర్లో కచ్చితంగా ఇస్తామని అందరి సమక్షంలో మాట ఇస్తున్నాము. అలాగే బోనస్ లేట్ అయిన కారణంగా దీపావళి పండుగకు ప్రతి కార్మికుడికి 5000 రూపాయలను అడ్వాన్స్ ను ఇస్తున్నాము. ఇట్టి అడ్వాన్స్ ను బోనస్లో కట్ చేసుకునే విధంగా మాట్లాడడం జరిగిందని తెలిపారు. ట్యాంకర్ డ్రైవర్లకు కూడా వాల్వో జీతం ఇస్తాముఅని ఒప్పుకున్నాము. అలాగే విభాగాల్లో పని చేసే కార్మికులా వారి వారి జీతాలను బట్టి వేరియేషన్ ప్రకారం పెంచుతామని అని అన్నారు. పిఎఫ్ కూడా రెండు నెలల సంస్థకు చెల్లిస్తామని తెలిపారు. క్రిస్మస్ పండగ కల్ల ప్రతి కార్మికుడికి రెండు జతల బట్టలను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల కార్మికులు పాల్గొన్నారు.